## అడల్ట్స్ ఓన్లీ కథ



# A దాంపత్య చిత్రం

ఆ గదిలో ఎయిర్ కండిషనర్ చప్పుడు తప్ప మరేమీ వినబడనంత గాఢ నిశ్శబ్దం.

విశాలమైన డబుల్‌కాట్‌కి ఈ చివర ఒకరు, ఆ చివరు మరొకరు పడుకున్నారు అభిజిత్, సురభి.

ఒకరికొకరు చేయిచాపితే తగిలేటంత చేరువలోనే ఉన్నా, మనసుల మధ్యన కొన్ని యోజనాల దూరం. పెళ్లయ్యి వారం రోజులన్నా కాలేదు. నడుమనున్న అరమరికలింకా తొలగనే లేదు. మనసులింత ఎడమైనాయేమిటి?

పచ్చని ప్రకృతి ఒడిలో.. అమృతతుల్యమైన అనుభూతులను పంచుకుంటూ.. ఆనందార్ణవంలో మునకలు వేద్దామనుకుంటే ఇలా జరిగిందేమిటి? ఇందులో తన తప్పిదం ఎంతవరకు ఉంది? కాని.. తప్పంతా తనదేనంటుంది సురభి.

సురనుమించి మత్తెక్కించే ఆమె రూపలావణ్యానికి ముగ్ధుడై, ఆ సోయగాల వెల్లువలో నిలువెల్లా మునిగిపోయి సొమ్మసిల్లిన ఆ మధురక్షణాన.. అప్రయత్నంగా.. తన నోటి వెంట వెలువడ్డాయా మాటలు..

అంతే తన గాఢ పరిష్వంగ సుఖాన్ని ఆస్వాదిస్తూ.. అమరలోకాల్లో తేలిపోతూన్నట్టుగా అర్ధనిమీలిత నేత్ర అయిన ఆమె దూరంగా జరిగింది ఒక్కసారిగా ఉలిక్కిపడి.

ఇరువురి మధ్యన గల ఒప్పందాన్ని అతిక్రమించారంటూ అలకపూనింది. చేసిన పొరపాటు తెలుసుకొని నాలిక్కరుచుకున్నా సరే.. నొప్పి మిగిలింది గాని.. సురభిని ఒప్పించలేకపోయాడు.

నిజంగా తను చేసిందంత నేరమా? సాధారణ దృష్టితో చూస్తే అది తప్పే కాదు. సురభిదృష్టిలో ఘోర అపరాధమైంది.

మెల్లగా పడకమీద నుండి లేచి కర్టెన్స్ తొలగించి విండోకున్న గ్లాస్‌డోర్స్‌లోంచి బయటకు దృష్టి సారించాడు అభిజిత్.

సుమనోహరమైన ప్రకృతి అందాలను కనినంతనే అభిజిత్‌లోని కళాహృదయం పెల్లుబికింది ఒక్కసారిగా.

అభిజిత్ వృత్తిరీత్యా ఇంజనీర్.. ప్రవృత్తి రీత్యా చిత్రకారుడు.

అభిజిత్-సురభిల పరిణయ ఘట్టానికి దారితీసింది ఇద్దరికీ చిత్రకళపట్ల ఉన్న అభినివేశమే. సురభికి చిత్రలేఖనం అంటే మిక్కిలి మక్కువ. ఏనాటికైనా గొప్ప చిత్రకారిణిగా పేరు తెచ్చుకోవాలన్నదే జీవితాశయం.

అప్పుడప్పుడే మంచి టాలెంట్ ఉన్న చిత్రకారుడిగా పైకొస్తూ కాస్త పేరుప్రఖ్యాతులు మూటగట్టుకుంటున్న అభిజిత్‌కి- అతడి చిత్రాలను ప్రదర్శించేందుకు మహత్తర అవకాశం దొరికింది.


నగరంలో పేరుపొందిన ప్రముఖ వ్యాపారవేత్త స్పాన్సర్ చేసిన ఆ ప్రదర్శనను తిలకించేందుకు కళాభిమానులందరూ పోటీలు పడి విచ్చేశారు. అప్పుడే పరిచయమైంది సురభితో.

చెంపకు చారెడు కళ్లతో.. చెక్కిన శిల్పంలాంటి శరీర సౌష్టవంతో, మిడిసిపడే పరువపు సంపదతో చూపరులను చిత్తచాంచల్యానికి గురి చేసేంతటి సమ్మోహన సౌందర్యరాశి సురభి.


ప్రదర్శన ముగియగానే అభిజిత్‌ని కలిసింది సురభి. ''సాధించాలన్న తపన ఉండాలేగాని అది అసాధ్యమేమి కాదు'' అన్నాడు అభిజిత్ ఆమె కురిపించిన ప్రశంసల జడిలో తడిసి ముద్దవుతూ.

''అందుకు మీ సహకారం కావాలి'' సురభి అభ్యర్థన.

''ఓ ష్యూర్... ఇట్స్‌మై ప్లెజర్'' అభిజిత్ అంగీకారం.



కె.కె. భాగ్యశ్రీ



ఇద్దరి పరిచయం పెరిగి పెద్దదయిన తరుణాన అభిజిత్‌లో ఆమెపట్ల అనురాగం అంకురించింది.

ఆమె సరళ స్వభావం, మృదువైన మాట తీరు.. సున్నితమైన మనస్తత్వం ఆకట్టుకున్నాయతడిని.

నాన్పుడు వ్యవహారాలేమీ లేకుండా ఆమెను ప్రపోజ్ చేశాడు.

''నాకు అభ్యంతరం లేదు. మా పెద్దలతో మాట్లాడండి. అయితే ఒక ప్రశ్న. మీరు నన్ను ఇష్టపడ్డానికి కారణం ఏమిటి? నా అందమా? అంతరంగమా?'' అడిగింది సురభి సూటిగా.

జవాబు చెప్పడానికి అభిజిత్ కాస్త తడుముకున్నాడు.

ఆమె తనకు తొలిసారి తారసపడినప్పుడు 'ఎంత అందంగా ఉందీ అమ్మాయి' అనుకోకుండా ఉండలేకపోయాడు.

కాని.. ఆమెతో స్నేహం పెరిగి, సాన్నిహిత్యం బలపడినప్పుడు మాత్రం అతడామె వ్యక్తిత్వానికే విలువిచ్చాడు.

''మన మధ్య పరిచయం పెరగడానికి దోహదపడింది ఆర్ట్ మీద మనకి ఉన్న ఇంట్రస్ట్. కన్సర్న్.. కాబట్టి నేను మిమ్మల్ని ఇష్టపడింది కేవలం అందాన్ని చూసి మాత్రమే కాదని ఖచ్చితంగా చెప్పగలను'' ఆలోచించి బదులు పలికాడు అభిజిత్.

''ఒకవేళ నేను అందంగా లేకపోయినా సరే.. నన్ను చేసుకుందికి మీరు ముందుకొచ్చేవారా?'' మెలిక పెట్టింది.

''ఏమో... వచ్చుండేవాడినేమో'' సాలోచనగా పలికాడు అభిజిత్.

అతడి సమాధానం ఆమెను సంతృప్తి పరిచిందనడానికి సూచనగా సురభి వదనం వికసించింది. కళ్లు వింత కాంతితో మిల మిల మెరిశాయి.

''నేను మీతో పెళ్లి పీటలెక్కడానికి సిద్ధం... కానీ నాదో కండిషన్!''

డీలాపడిన అభిజిత్ ''ఏంటో చెప్పండి'' అన్నాడు నీరసంగా.

''ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు నా అందాన్ని పొగడకూడదు. అగాంగ వర్ణనలు చేస్తూ నన్ను ప్రశంసించకూడదు. దీనికి మీరు ఒప్పుకుంటేనే మన పెళ్లి జరుగుతుంది'' చెప్పింది సురభి.

బిత్తరపోయాడు అభిజిత్.. ఇదేం వింత కండిషన్?

ఏ అతివ అయినా కట్టుకున్న మగడు తన సౌందర్యాన్ని మెచ్చుకోకపోతేనే ఆగ్రహం చెందుతుంది. అలకపూనుతుంది.

చాలామంది ఆడవాళ్ళు వారి అందాన్ని అభినందిస్తే ఐసులా కరిగిపోయి మొగుడ్ని ఆనందాంబుధిలో ఓలలాడిస్తారని కర్ణాకర్ణిగా తెలుసుకున్నాడు.

''కనీసం కొత్త చీర కట్టుకున్నప్పుడైనా 'ఈ చీర నీకు బాగుంది' అని ఒక్క ముక్క అంటే మీ నోటి ముత్యాలేమైనా రాలిపోతాయా'' అంటూ వదిన అన్నయ్యను సాధించిన వైనం తన చెవులారా విన్నాడు.

మరి సురభేంటీ ఇలా అంటోంది.

పోనీలే... ఇదీ ఒకందుకు మంచిదే. అస్తమానం ఆమెని రంభనీ, ఊర్వశనీ స్తుతించే యాతన తప్పుతుంది.

''అలాగే సురభీ.. ఇద్దరి మధ్య అవగాహన చేకూరాలే గానీ.. ఒకరిని ఒకరు పొగుడుకోవడం ఎందుకు చెప్పు? ఏ పరిస్థితుల్లోనూ నీ అందాన్ని పొగడను'' చేతిలో చేయి వేశాడు అభిజిత్.

సురభి ముఖం సంతోషంతో విప్పారింది.

పెద్దల అంగీకారంతో వారి పెళ్లి అంగరంగ వైభవంగా జరిగిపోయింది.

తొలిరాత్రి.. సిటీకి దూరంగా.. కొండల మధ్య ఉన్న ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారి గెస్ట్ హౌస్‌లో జరుపుకోవాలని ప్లాన్ చేశాడు అభిజిత్.

''అడవిలో.. క్రూరజంతువులు, విషప్పురుగుల మధ్య శోభనమేమిటే? మీ ఆయున మరీ పిచ్చాడిలా ఉన్నాడు'' కామెంట్ చేసిన అక్కల వైపుకోపంగా చూసింది సురభి.

''చాల్లెండి మీ ఎకసెక్కాలు. ఆయనలోని కళాహృదయం మీకర్థం కాదు. ఎవరూ లేని ఏకాంతంలో మా తొలి సమాగమం జరగాలని ఆయన వాంఛ. అది నాకూ నచ్చింది. మధ్యలో మీ గోలేంటి?'' కసిరి వాళ్ల నోళ్లు మూయించింది.

''దొందూ దొందే'' ముఖాలు ముడుచుకు

## బిజీ బిజీ ప్రియాంకా

నిదానమే ప్రధానం అన్నట్టుగా ప్రియాంకా చోప్రా స్టార్ రేస్‌లో చాలా నిదానంగా కనిపిస్తుంది. కానీ వేరే వాళ్లతో పోల్చి చూస్తే ప్రియాంకే బిజీ స్టార్‌ట ఇప్పుడు బాలీవుడ్‌లో. ఆమె నటించగా బంపర్ హిట్లు, సూపర్ హిట్లు ఇంతదాకా ఏవీలేవు. కానీ ఆమె అదృష్టం బ్రహ్మాండంగా వుంది మరి! పెద్ద సంస్థల చిత్రాలు, టాప్ హీరోల సినిమాల్లో ప్రియాంకా అవకాశాలు చేజిక్కించుకుంటూ షూటింగ్‌లకోసం అటూ ఇటూ పరుగులు తీస్తూ యమ బిజీగా కనిపించడం ఎంతో మంది సినీ జనాల్ని ఆశ్చర్యపరుస్తోంది.

న్నారు వారు.

అడవిలో ఒక వారం రోజులు గడపడానికి కావలసిన అరేంజ్‌మెంట్స్ పూర్తి చేసుకొని కారులో బయలుదేరారు నవదంపతులు.

ముచ్చటైన పొదరింటిలా ఉన్న ఆ గెస్ట్‌హౌస్‌ని చూసి మురిసిపోయింది సురభి.

వారికి కావలసినవి అమర్చి ఇంటికి వెళ్లిపోయింది అక్కడి పనిమనిషి.

చుట్టూ ఆవరించుకున్న నిశ్శబ్ద నిశీధిలో..నిర్మల హృదయాలతో..నింగి, నేల సాక్షిగా ఒకటైనారు ఇద్దరూ.

కాని..అభిజిత్ మనసులో ఏదో అసంతృప్తి. గాలి కూడా వారి మధ్య చొరబడే సాహసం చేయని తరుణంలో ఏదో వెలితి సందు చూసుకుని ప్రవేశించింది. ఆ కలయిక రసహీనంగా తోచింది అతడికి.

కళ్లు చెదరగొట్టేంత సౌందర్యనిధి ఎదురుగా వున్నా..మాట పడిపోయినవాడిలా నోరూ మూసుకు ఉండాల్సి రావడం ఎంత దుర్భరమో అతడికి అనుభవైకవేద్యమైంది.

'మనసైన జవరాలి సొగసు, సోయగాల్ని స్తుతించలేని ఈ జన్మెందుకు' అనిపించింది అభిజిత్‌కి.

అంతలోనే- ఆమె పెట్టిన కండిషన్ గుర్తొచ్చి చప్పబడిపోయాడు.

రెండో రాత్రి కూడా తన భావావేశాల్ని తనలోనే అణచిపెట్టుకోవాలని విశ్వప్రయత్నం చేశాడు.

కాని..మూడో రాత్రి ఇక ఆగలేకపోయాడు. ఎంత అదిలించినా నోరు అతడి అదుపులో ఉండలేదు.

కోరికల కుంభవృష్టిలో తలమునకలైన ఆ క్షణాన అనాచ్ఛాదితమైన అర్ధాంగి అందం కళ్లతోనే తాగేస్తూ..మత్తిల్లిపోయిన ఆ సమయంలో..అతడి ప్రమేయం లేకుండా ఆ పలుకులు అతడి నోటి వెంట వెలువడ్డాయి.

''రియల్లీ..యు ఆర్ వెరీ బ్యూటీఫుల్ డియర్..ఇంతటి సౌందర్యం నా సొత్తవడం నా అదృష్టం..నిన్ను సృష్టించిన బ్రహ్మదేవుడికి హ్యాట్సాఫ్'' తమకంగా సురభి తనువునల్లుకుంటూ ఆమె చెవిలో గుసగుసలాడాడు అభిజిత్.

తక్షణం సురభి అతడి కౌగిలి నుండి విడివడింది.

''మీరు నాకిచ్చిన మాట తప్పారు. నాకేదిష్టం లేదో అదే చేశారు. మీరు క్షమార్హులు కాదు'' అంది ఉక్రోషంగా చూస్తూ.

''సారీ..సురభీ..నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోయాను. అయినా ఇందులో తప్పేముంది? నేను అన్నది నా భార్యవైన నీ గురించేగా! దీనికింత రాద్ధాంతం దేనికి?'' ఆశ్చర్యపోతూ అడిగాడు అభిజిత్.

''అయినా సరే..మీరు మన ఒప్పందాన్ని చెరిపేశారు. అది నాకిష్టంలేదు'' అంది సురభి దూరంగా జరుగుతూ.

ఆపైన...అతడామెను కన్విన్స్ చేయాలని ఎంతగానో ప్రయత్నించాడు.

కాని సురభి ససేమిరా అంటూ మొండికేసింది. అంతేకాదు..వెంటనే ఊరెళ్లిపోదామని పేచీ పెట్టింది.

వెంటనే వెళ్తే ఇంట్లోవారికి అనుమానమొస్తుందని, అనుకున్న ప్రకారం వారం రోజులూ గడిపి ఇంటికెళ్దామని సురభికి నచ్చచెప్పాడు అభిజిత్.

ఏ కళనుందో ఊరుకుంది.

కాని..చెంతకుమాత్రం చేరలేదు.

'ఇదేం పరీక్ష? భగవాన్..ఎలాగైనా నువ్వే ఈ సమస్య పరిష్కరించాలి' అసహనంగా దేవుడిని వేడుకున్నాడతడు.


★ ★ ★

ఎక్కడినుండో ఓ పక్షి 'కూ'మంటూ పెట్టిన కూతకి ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు.

బయట వెన్నెల, మంచు పోటీలు పడి కురుస్తున్నాయి. వెన్నెల వెలుగులో జలజల రాలుతున్న హిమశకలాలు వెండి ముద్దల్లా గోచరిస్తున్నాయి.

## పాటలే ప్రాణం!

**పొడుగు కాళ్ల సుందరి శిల్పాశెట్టి తన సినీ కెరీర్‌లో తనకి బాగా కలిసొచ్చిందెలా అంటే- పాటలే అంటుంది. తను నటించిన చాలావరకు సినిమాల్లో పాటలే మెయిన్ సక్సెస్‌కి కారణాలుగా కనిపిస్తాయి అని చెబుతుంది శిల్పా. పాటలు, వాటి డాన్స్‌లే జనాన్ని ఆకట్టుకుని సక్సెస్‌కి దారితీస్తాయి. అందుకే తన ఓటు పాటలూ డాన్సులకే' అని ఈమధ్య ఓ సందర్భంలో ఢంకా బజాయించి మరీ చెప్పింది శిల్పా శెట్టి.**



చెట్టు-చేమా తుహినకణాల్ని ఆభరణాల్లా ధరించి మురిసిపోతున్నాయి.

అందమైన ప్రకృతిని చూసి అభిజిత్‌లోని చిత్రకారుడు ఒళ్లు విరుచుకు నిద్రలేచాడు. ప్రక్కకి తిరిగి చూశాడు. సురభి గాఢనిద్రలో మునిగి ఉంది.

'స్లీపింగ్ బ్యూటీ..' మనసులోనే అనుకొని, తన సూట్‌కేస్ తెరచి డ్రాయింగ్ కాన్వాస్ తీసుకొని స్టాండ్‌కి ఫిక్స్ చేశాడు. పెయింటింగ్ సామగ్రి అంతా రెడీ చేసుకున్నాడు.

అతడి వ్రేలి కొసల మధ్యన ఉన్న కుంచె ఆ కాన్వాస్‌పై నాట్యాలాడింది.

రమ్యమైన రంగుల మేళవింపుతో సుమనోహరమైన చిత్రం ఆవిష్కృతమైంది అక్కడ. కళాతపస్విలా..రసజగత్తులో మునిగిపోయాడు తను సమయంతో నిమిత్తం లేకుండా.

తదేకదీక్షతో చిత్రాన్ని వేయడం పూర్తి చేసిన అతడు..ఎంతో సంతృప్తిగా దానివైపు చూశాడు. నవమాసాలు మోసి, తన కలల ప్రతిరూపంగా జన్మించిన శిశువుని చూసి మాతృమూర్తి ఎంతటి పారవశ్యానికి లోనవుతుందో..అదే తన్మయత్వం కలిగింది అభిజిత్‌కి.

'కొండపైన వెండివాన' చిత్రం క్రింద క్యాప్షన్ రాశాడు.

చిత్రంగా ఇందాక కలిగిన అశాంతి అంతా మటుమాయం అయ్యింది ఆ క్షణాన.

'ఈ ప్రకృతి సమస్తం సౌందర్య సమన్వితం..ఆరాధించి, ఆస్వాదించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది' తనలో తనే అనుకున్నాడు.

''మార్వలెస్..చాలా బాగుంది'' సురభి గొంతు విని వెనక్కి చూశాడు.

ఎప్పుడు లేచిందో, ఏమో..అతడి వెనుకే నిలబడి కన్నార్పకుండా ఆ పెయింటింగ్‌నే చూస్తోంది సురభి.

ఆశ్చర్యంతో కళ్లు వెడల్పు చేసి చూశాడు అభిజిత్.

''అద్భుతం..చాలా బాగా వేశారు'' ఆ అభినందన తనలోని 'కళాస్రష్టకి' అని అర్థమైంది అతడికి.

మాట్లాడకుండా సరంజామా అంతా సర్దేసి, బాత్‌రూమ్‌లోకి వెళ్లి చేతులు, ముఖం కడుక్కున్నాడు.

టవల్‌తో తుడుచుకుంటూ..''అయితే..పెయింటింగ్ అంత నచ్చిందా'' అని అడిగాడు.

''చెప్పానుగా..అద్భుతమని''

''అంటే?''

''చాలా అందంగా ఉంది''

''అందంగా ఉండడమంటే?''

''అంటే పెయింటింగ్ వేయడానికి మీరు ఎంచుకున్న కలర్స్, వాటి కాంబినేషన్స్, అన్నీ చక్కగా కుదిరి, మీ నైపుణ్యానికి అద్దం పట్టినట్లుగా ఉందని అర్థం'' అసహనాన్ని అణచుకుంది సురభి.

''దేర్ యు ఆర్'' ఉత్సాహంగా ఆమె దగ్గరకు వచ్చాడు అభిజిత్ చేతిలోని టవల్‌స్టాండ్ మీద గిరవాటేస్తూ.

అర్థంకానట్లు చూసింది సురభి.

''కేవలం...ఒక మనిషి తనకు తోచిన రంగుల మేళవింపుతో గీసిన ఈ చిత్రాన్ని చూస్తేనే నీ మనసు స్పందించి అభినందించాలన్న తలంపుకలిగింది. అలాంటిది భగవంతుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని..సృష్టిలో ఉన్న అందాలన్నీ సమపాళ్లలో రంగరించి సృష్టించిన మనోహర చిత్రంలాంటి నిన్ను చూసిన తరువాత నా హృదయం స్పందించకుండా ఎలా ఉంటుంది చెప్పు'' మృదుత్వం తొంగి చూసింది అతడి వాక్కులలో.

సురభి వదనం చిన్నబోయింది. మారు మాట్లాడక కిటికీలోంచి అవతలకి చూస్తూ ఉండిపోయింది.

అప్పుడే తెల్లవారబోతోంది. సూర్యకిరణాలు మంచు తెరలను ఛేదించే ప్రయత్నం చేస్తున్నాయి.

సురభికి చేరువగా వెళ్లి, ఆమె భుజాల మీద చేయి వేసి తనకు అభిముఖంగా తిప్పుకున్నాడు అభిజిత్.

ఆమె వదనం వాడిన గులాబీలా ఉంది.

''తన అందాన్ని పొగడకూడదని ఏ స్త్రీ కోరుకోదు. అలాంటిది నువ్విలా కోరుకున్నావంటే ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుంది. నాతో చెప్పకూడదా!'' ఆమె ముంగురులను సవరిస్తూ లాలనగా అడిగాడు అభిజిత్.

బేలగా చూసింది సురభి. ఆ క్షణాన అతడు ఆమెకు అత్యంత ఆప్తుడిలా కనిపించాడు.

''చిన్నతనం నుండీ అక్కల సంసారాల్ని దగ్గరుండి గమనించిన నాకు మగవాడి నైజం అంటేనే విరక్తి కలిగింది. పిల్లలు తల్లులయ్యాక అక్కల అందచందాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఏటా కానుపులు, తప్పితే అబార్షన్లతో చిక్కి శల్యమై కావిడిబద్దలా వంగిపోయిన పెద్దక్కను చూసి, కాస్తంత కండ కూడా లేదని బావ అసంతృప్తి.

థైరాయిడ్ గ్రంథి పనితీరులో అస్తవ్యస్తత కారణంగా విపరీతమైన లావు అయిపోయిన చిన్నక్కను చూసి సన్నగా లేదే అని చిన్నబావ గునుపు.

ఎంతగా తిన్నా పెద్దక్కకి ఒళ్లు రాలేదు. నోరు కట్టుకుని తిండి తిప్పలు మానేసినా అంగుళం పాటి తేడా కూడా రాలేదు చిన్నక్క శరీరంలో.

ఇద్దరికీ వారి భార్యల పట్ల సానుభూతి లేదు. వారి ఆరోగ్యాలు అలా కావడానికి, ఆకారాల్లో తేడాలు రావడానికి కారణం తమని తాము పట్టించుకోకుండా కుటుంబ సభ్యులకి చాకిరీ చేయడమే అని గ్రహించక సూటిపోటి మాటలతో వాళ్లని కించపరుస్తూ ఉండేవారు.

దానికి తోడు ఈమధ్య పత్రికలలో సౌందర్య పోషణకు సంబంధించిన శీర్షికల్లో వస్తున్న ప్రశ్నలు చూస్తే మరీ ఒళ్ళు మండేది.

'నేను పెళ్లి నాటికి చాలా స్లిమ్‌గా ఉండేదాన్ని. ఇప్పుడు బాగా లావయ్యాను. మా ఆయన మళ్లీ పెళ్లి చేసుకుంటానని బెదిరిస్తున్నాడు. ఎలాగైనా లావు తగ్గే మార్గం చెప్పండి' అంటూ ఓ యువతి ఆవేదన వ్యక్తం చేసింది. అందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఏ ఆడదానికి మాత్రం ఉండదు చెప్పండి? తమ భర్తలకి బట్టతల, బానబొజ్జ వచ్చినా ఆడవారు భరించి తీరాలి. అదే మగవాళ్లు..భార్యల ఆకారంలో ఏమాత్రం తేడాలొచ్చినా తట్టుకోలేరు. అనుక్షణం అసంతృప్తిని వ్యక్తపరుస్తూనే వుంటారు.

ఇదేం న్యాయం? 'మీరు మునుపటిలా అందంగా లేరు. నేనింకో పెళ్లి చేసుకుంటాను' అని ఏ స్త్రీఅయినా అంటే..ఆ భర్త పరిస్థితి ఏంటి?

ఇవన్నీ చూసిన నాకు అందమన్నా, దాన్ని ఆరాధించేవాళ్లన్నా ద్వేషం మొదలైంది. అందుకే ఆనాడు మిమ్మల్ని అన్ని విధాల పరీక్షించింది.

## రూమర్లు పట్టించుకోను

**చాలామంది బాలీవుడ్ తారలతో పోల్చి చూసుకుంటే ఐశ్వర్యారాయ్‌పై అంతగా రూమర్లు రాలేదనే చెప్పాలి. మీడియాలో ఆమె గురించి పాజిటివ్ వార్తలే ఎక్కువ. అయితే ఇప్పుడిప్పుడే తన విషయంలో మీడియాలో కాస్త నెగటివ్ సమాచారాలు ప్రచారం కావడం పట్ల ఐశ్వర్యా రాయ్ స్పందించిందీమధ్య. 'నా గురించి ఏం రాసుకున్నా జాన్తానై. ఏం పట్టించుకోను' అని బల్లగుద్ది మరీ చెబుతోంది. ఎంతయినా మాజీ మిస్ వరల్డ్ కదా! గట్స్ అలాగే వుంటాయి.**



కాని..మీరూ అందరిలాంటి మగవారే అని తెలిసిపోయింది'' కళ్లు కన్నీటి కొలనులయ్యాయి సురభికి.

నివ్వెరపోయాడు అభిజిత్. సురభి మదిలో ఇంతటి ఆవేదన దాగుందా!

''కాని సురభీ..నువ్వు అందంగా ఉంటావు. కళ్లున్న ప్రతి వ్యక్తీ నిన్ను చూసి ఆ మాటే అనుకుంటాడు. శృంగారంలో లోతులు తరచి చూడాలంటే ఒకరి మీద ఒకరికున్న ఇష్టాన్ని ప్రకటించుకోవడం ముఖ్యం. నా ప్రియపత్నివైన నీ సౌందర్యాన్ని ప్రశంసిస్తే తప్పేంటి?'' ఆశ్చర్యంగా అడిగాడు అభిజిత్.

''వద్దు. అలా చేస్తే మీరు నా అందం చూసే నన్ను పెళ్లి చేసుకున్నారన్న భావం కలుగుతుంది. రేప్పొద్దున్న నా ఫిగర్‌లో ఏమాత్రం తేడా వచ్చినా సరే...ఇప్పటిలా మీరు నన్ను ప్రేమించరన్న అభద్రతా భావం పెరుగుతుంది. నేను దానికి ఛాన్స్ ఇవ్వదలుచుకోలేదు'' ముఖం గంటు పెట్టుకుంది సురభి.

ఓ గాడ్! ఈమెనెలా కన్విన్స్ చేయగలడు?

''నువ్వెరిగిన ఒకరిద్దరు మగవాళ్లు అలా ప్రవర్తించారని అందరినీ ఒకే రాటన కట్టేయడం పొరపాటు. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా నిన్ను బాధపెట్టే విధంగా ప్రవర్తించను. 'అందమె ఆనందం' అన్నాడు ఓ కవి. ఉన్నదున్నట్లుగా చెప్పడం పొగడ్త అంటారని నేను అనుకోను. 'పర్‌ఫెక్ట్ ఫిగర్' మెన్‌టెయిన్ చేయడం మోడల్స్‌కి, సినీతారలకే సాధ్యం కావడం లేదు. సాధారణ గృహిణిని అలా లేవని సాధించడం నా దృష్టిలో నేరం. అందాన్ని కోల్పోయిన భార్యను చులకన చేసి హింసించడం అమానుషం. ప్లీజ్..నేనటువంటి వాడిని కాదు. నన్ను నమ్ము'' ఎన్నో విధాల సురభికి నచ్చచెప్పే ప్రయత్నంలో పట్టువదలని విక్రమార్కుడే అయ్యాడు అభిజిత్.

ఏం చెప్పినా సురభి తన పట్టు వీడలేదు.

నిరాశ, అసహనం, చిరాకు అన్నీ మూకుమ్మడిగా దాడి చేశాయి అభిజిత్‌పై.

''సామాన్లన్నీ సర్దేయి. ఈరోజే మనం ఊరెళ్లిపోదాం. నీకు ఒక ముఖ్యమైన వ్యక్తిని పరిచయం చేయాలి'' చాలాసేపు ఆలోచించిన మీదట చెప్పాడు అభిజిత్ ఒక స్థిర నిర్ణయానికి వచ్చినట్లుగా.

ఇప్పుడతని మనసు ఏ అలజడి లేకుండా ప్రశాంతంగా ఉంది.

★ ★ ★

''ప్రదీప్..మీట్ మై వైఫ్ సురభి'' స్నేహితుడికి భార్యను పరిచయం చేశాడు అభిజిత్.

''నమస్తే అండీ..సారీ..కొన్ని వ్యక్తిగత కారణాల వలన మీ పెళ్లికి రాలేకపోయాను. రండి. లోపల కూర్చుందాం'' ఆదరంగా ఆహ్వానించాడు ప్రదీప్.

లోపల గదిలో..బెడ్ మీద పడుకొని ఏదో బుక్ చదువుతున్న స్త్రీ మూర్తిని ఉద్దేశించి..''అర్చనా..చూడు..అభి భార్యను తీసుకొచ్చాడు'' చెప్పాడు ప్రదీప్.

ఆమెని చూస్తూనే మ్రాన్పడిపోయింది సురభి. ఆమె శరీరం, ముఖం కూడా కాలిపోయిన గాయాల తాలూకు మచ్చలతో వికృతంగా ఉంది. కానీ వదనంలో శాంతం, కళ్లలో కరుణ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

''రా అభీ..రామ్మా..ఇలా కూర్చోండి'' ఆప్యాయంగా పలికింది అర్చన.

దంపతులిద్దరూ ఎంతో అన్యోన్యంగా, చక్కగా మాట్లాడుకోవడం గమనించింది సురభి. తను కూడా వారిలో కలిసిపోయింది. బెరుకు లేకుండా పరస్పరం ఛలోక్తులతో హాయిగా గడిపేశారందరూ.

ఆ కాస్సేపట్లోనే వారు ఎంత ఆదర్శదంపతులో అర్థమైపోయింది సురభికి.

''ఆ జంటని చూశావుగా..నీకేమనిపించింది?'' ఇంటికొచ్చాక అడిగాడు అభిజిత్.

''వారి ప్రేమానురాగాలకి ముచ్చట వేసింది. పాపం అలా అందవిహీన అయిన భార్యను అంతగా ఆదరిస్తున్న అతడి సంస్కారం ముచ్చట గొలిపింది'' నిజాయితీగా చెప్పింది సురభి.

''వారిది ప్రేమ వివాహం. రెండేళ్లు హాయిగా గడిపాక..ఒక ఫైర్ యాక్సిడెంట్‌లో అర్చన ఇలా ఒళ్లంతా కాలిపోగా, ప్రాణాలతో బయటపడింది. అప్పటినుండి ప్రదీప్ ఆమెకు అన్ని విధాల అండదండలుగా నిలిచాడు. వారి సంసారం ఏ ప్రాతిపదిక మీద అంత సవ్యంగా నిలబడి ఉందంటావు? ఆకర్షణా..ఆప్యాయతా? చెప్పు..'' సూటిగా ప్రశ్నించాడు అభిజిత్.

సమాధానం చెప్పలేనట్లు మౌనాన్ని శరణుజొచ్చింది సురభి.

''స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణ మొదలయ్యేది బాహ్య సౌందర్యం చూసే గావచ్చు. కాని వివాహ బంధం పటిష్టమై నిలచేది కేవలం అందం అనే ప్రాతిపదిక మీదే కాదు. ఆకాశంలో హరివిల్లు ఏడురంగుల కలయికతో వెల్లివిరుస్తుంది. రమ్యమైన చిత్రం గీయాలంటే మంచి రంగులను మేళవించి కొత్తరంగులను సృష్టించాలి. అన్యోన్యమైన దాంపత్య చిత్రం రూపుదిద్దుకోవాలంటే ఆకర్షణ, ఆరాధన, ఆత్మీయత, ఆప్యాయత, అనురాగం, అంతఃకరణ, అవగాహన.. ఇలా ఏడు లక్షణాల ఆవశ్యకత ఉంది. వీటన్నింటినీ తగుపాళ్లలో మేళవించి సహజీవనం చేస్తేనే ఏ సంసారమైనా శోభిస్తుంది. నీకర్థం అవుతుందని చిత్రకళా పరిభాషలో చెప్పాను. ఇప్పటికైనా నేనేమిటో తెలుసుకుంటావని ఆశ. అందం తరిగిపోయిందని అర్ధాంగిని అవమానించే కుసంస్కారిని మాత్రం కాను'' బాధగా కణతలు నొక్కుకున్నాడు అభిజిత్.

చాలాసేపటి వరకు ఆ గదిలో ప్రగాఢ నిశ్శబ్దం ఆవరించుకుంది.

సురభి నుండి ఏ సమాధానం రాకపోతే, ఆమె ఆ గదిలోంచి వెళ్లిపోయిందనుకొని అలసటగా కళ్లు మూసుకున్నాడు అభిజిత్. అలా ఎంత సేపో ఉండిపోయాడు.

ఇంతలో... మెడ చుట్టూ సుతిమెత్తని స్పర్శ. తామర తూడుల్లాంటి తన బాహుయుగళిని అతడి చుట్టూ పెనవేసి వెనకనుండి అతన్ని హత్తుకుంది సురభి.

ఆ చర్యలో ఆమెలోని అణువణువు అతడిని పలకరించింది ఆత్మీయంగా.

''సురభీ'' ఆమె చేతిని పట్టి తన ముందుకు లాక్కున్న అభిజిత్ కళ్లు మిల మిల మెరిశాయి ఒక్కసారిగా.

లేత గులాబి రంగు చీర, జాకెట్‌లో జడలోంచి తొంగి చూసే ఎర్ర గులాబీతో గులాబి సుందరిలా దర్శనమిచ్చింది సురభి చిలిపి నవ్వులు రువ్వుతూ.

పూర్ణకుంభాల్లాంటి వక్షద్వయం బరువుకి చిక్కిపోయినట్లుగా ఉన్న ఆమె సన్నని నడుం మీద చేయి వేసి దగ్గరగా లాక్కున్నాడు అభిజిత్.

''నేను..ఈ చీరలో..ఎలా ఉన్నాను? బాగున్నానా?'' మునిపంట పెదవి చివర్లు కొరుకుతూ సిగ్గుగా అడిగింది సురభి.

అతడి పెదవుల మీద చిన్నగా అంకురించిన దరహాసం, క్రమేపీ పెద్దదయ్యింది.

రెండు చేతుల్తో ఆమెను బంధిస్తూ.. ''ఏమో..నాకు నువ్వు చీర లేకుండానే..'' అంటున్న అతడి నోటిని తన పెదవుల్తో మూసేసింది సురభి సుతారంగా.

☆

